పాఠశాలకు మైక్ సెట్ వితరణ

భీమ్‌గల్ రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్)

భీమ్‌గల్ మండలం చేంగల్ ప్రభుత్వ పాఠశాలకు మైత్రి వనం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల కు మైక్ సెట్ అందజేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేంగల్ కు మైక్ సెట్ ని అందించారు. ఈ సందర్భంగా మైత్రి వనం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ. మైక్ సెట్ ద్వారా స్టూడెంట్స్ కు ఎంతగానో ఉపయోగం అవుతుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు,సభ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, నవీన్, వెంకట్ రాజ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమేష్, టీచర్స్ పాల్గొన్నారు.

కమిటీలో దామోదర,మల్లు రవిని తొలగించాలి

రెంజల్, సెప్టెంబర్ 13 ప్రభన్యూస్

ఎస్సీల వర్గీకరణ కమిటీ నుంచి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,పార్లమెంటు సభ్యుడు మల్లు రవిని బేషరతుగా తొలగించాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి డిమాండ్ చేశారు.శుక్రవారం మాట్లాడుతూ పై విధంగా స్పందించారు.వాళ్ళిద్దరూ ఉంటే ఎస్సీల వర్గీకరణ కమిటీలో మాలలకు న్యాయం జరగదని ఆయన అన్నారు.ఈ మంత్రుల కమిటీని రద్దు పరచి సెట్టింగ్ న్యాయమూర్తి నేతృతంలో కమిషన్ ను వేయాలని కోరారు.తెలంగాణలో మాదిగల కంటే మాల,మాల ఉపకులాల జనాభా ఎక్కువ ఉందన్నారు. మొండిగా వ్యవహరిస్తే గతంలో చంద్రబాబు నాయుడుకి పట్టినిగతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టక తప్పదన్నారు.ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీని వేయడం అప్రజాస్వామీకమని ఆరోపించారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్)

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 8,9,10వ తరగతి విద్యార్థులకు వేర్వేరుగా ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఆ సంస్థ ప్రతినిధులు కె. విజయ్ కుమార్, సుజాత లు మాట్లాడుతూ.... కౌమారదశ ప్రాముఖ్యత, రుతుచక్రం, వ్యక్తిగత పరిశుభ్రత, ఏయిడ్స్ పై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. హెడ్మాస్టర్ ఎం. శ్రీనివాస్, టీచర్స్ వెంకటరమణాచారి, రాజకుమార్, అంగన్వాడీ టీచర్స్ తార, స్వర్ణలత, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే బాలింతలకు మేలు

ఇందల్ వాయి సెప్టెంబర్ 13 ప్రభ న్యూస్

పౌష్టికాహారం తోనే బాలింతలకు. నిండు గర్భిణీ స్త్రీలకు మేలు కలుగుతుంద అరోగ్య విస్తిరణ అధికారి వై.శంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల డిచ్పల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో పోషణ మాసొస్తవాల్లో భాగంగా మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణ మాస ఉత్సవాలలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు. బాలింతలకు పౌష్టికాహారాన్ని గురించి వివరించారు. గర్భిణీలు హిమోగ్లోబిన్ అభివృద్ధి చెందడానికి కావలసిన ఆహారపదార్థాలైనా తాజా ఆకుకూరలు.

కూరగాయలు బీట్రూట్లు. క్యారెట్లు. గోంగూర. బెల్లం. పల్లిపట్టీలు లాంటివి అధికంగా తీసుకోవాలని సూచించారు. ప్రసవం సమయం నాటికి 12 గ్రాముల హిమోగ్లోబిన్ కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవం కావాలని ప్రోత్సాహం అందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కావడం వలన కలిగే లాభాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మమత. అంగన్వాడీ టీచర్లు కావేరి, అంజమ్మ ,గంగమని కతీజా, రజిత ,లలిత, ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత ఆశా కార్యకర్తలు స్వర్ణ ,మమత, లలిత, హసీనా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విస్తీర్ణ అధికారి వై. శంకర్ దృశ్యం

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం...

సన్మానిస్తున్న దృశ్యం

బోధన్ రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్)

మండల కేంద్రంలోని మావందిఖుర్దు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, గోవర్ధన్, లక్ష్మీ, సంజీవ్, అదేవిధంగా బదిలీపై వెళ్లిన గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్, బదిలీపై వెళ్లిన ఏఎన్ఎం శాంత, బదిలీపై మా గ్రామానికి వచ్చిన ఉపాధ్యాయులు వెంకటరమణ, ఏఎన్ఎం సుశీల, పంచాయతీ కార్యదర్శి రాజేష్ లకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాములు, సాయిలు,రాజు, మనోహర్, శివ,రాజలింగం, శివకుమార్, పీరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

బోధన్ రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్)

సాలూర మండల కేంద్రంలోని సాలంపాడ్ క్యాంప్ కోదండ రామాలయ కళ్యాణ మండపం వద్ద శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ , లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ కుమ్మరి పోశెట్టి, రీజినల్ సెక్రటరీ లయన్ సూరాబత్తుని శ్రీనివాసరావు (ఎంజేఎఫ్) , లయన్ శైలజ, లయన్ ఆవుల బాలకృష్ణ, లయన్ కె.వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ, లయన్ హనుమంతరావు, డాక్టర్ నేరెళ్ళ సతీష్ (డిప్లమా ఆప్తమాలజిస్ట్), గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి పరామర్శ

మాక్లూర్ సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్)

మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన మాక్లూర్ మండల సాక్షి రిపోర్టర్ పోశెట్టి , తండ్రి సాయన్న (75) 2 రోజుల క్రితం అనారోగ్యంతో మృ తి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీఓ క్రాంతి శుక్రవారం వల్లభా పూర్ గ్రామంలొని పోశెట్టి స్వగృహానికి వెళ్లి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3(1)తో చదువుకొనే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద. సదరు రూల్స్ యొక్క రూల్ 3 తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద **ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ (ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్) (ఇంతకు ముందు ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుమార్చబడింది) యొక్క అధీకృత అధికారి** డిమాండ్ నోటీసులు జారీ చేసి వారికి జారీచేయబడిన సంబంధిత డిమాండ్ నోటీస్(లు)లో సూచించిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత(లు)ను కోరినారు. పై దానికి సంబంధించి ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి **60 రోజుల** లోపల చెల్లించు తేదీ వరకు డిమాండ్ నోటీస్ యొక్క తేది (లు) నుండి తదుపరి వడ్డీతో కలిపి ఈ దిగువ సూచించిన మొత్తాలను తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత (లు)కు తిరిగి ఒకసారి ఇందుమూలంగా తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు) యొక్క పేరులు, డిమాండ్ నోటీస్ తేదీ నాటికి బకాయి మొత్తం మరియు రుణ మొత్తం యొక్క తిరిగి చెల్లింపు కొరకు ఆఫర్ చేసిన హామీ ఈ దిగువ వివరించబడినది.

రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు) పేరు	డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం	హామీ గల ఆస్తి యొక్క వివరం (స్థిరాస్తి)
శ్రీ పెద్ది అక్షయకుమార్, శ్రీ బుర్రప్పు పెద్ది, శ్రీమతి పెద్ది లక్ష్మి (ప్రాస్పెక్ట్ నెం. ఐఎల్ 10695948)	10/09/2024 రూ.5,71,107/- (ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల ఒక వంద ఏడు రూపాయలు మాత్రమే)	దిగువ ఆస్తి యావత్తూ : జిపి నెం.5-22 కలిగిన ఇల్లు, శ్రీరాంపూర్ (హెచ్/ఓ) చిట్టాపూర్ గ్రామం, బాల్కొండ మండలం, నిజ్ జిల్లా ఆర్మూర్, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, తెలంగాణ - 503217 ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో) : ఆస్తి రకం : భూమి.ఏరియా, కార్పెట్.ఏరియా. నిర్మిత.ఏరియా, ఆస్తి ఏరియా : 1680.00, 240.00, 300.00. సరిహద్దులు : ఉత్తరం : సిసి రోడ్డు, దక్షిణం : తిరుమల దేవిదాస్ యొక్క ఇల్లు, తూర్పు : సిసి రోడ్డు, పడమర : మాల సంఘం యొక్క ఇల్లు.

పైన తెలిపిన విధంగా ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ నకు సదరు రుణగ్రహీతలు చెల్లించడంలో ఒకవేళ విఫలమైనయెడల రుణగ్రహీతల యొక్క పూర్తి పూచీ, ఖర్చులు మరియు పరిణామాల వద్ద సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పైన తెలిపిన హామీగల ఆస్తులపై ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ తగు చర్యలు తీసుకొనును. తదుపరి వివరాల కొరకు **శాఖ కార్యాలయం: ఇం.నెం.5-9-22/ఎ/501, 5వ అంతస్తు, పై హోం సరోవర్ ప్లాజా, సెక్రటేరియట్ రోడ్డు, హైదరాబాద్-500004** వద్ద అధీకృత అధికారి **లేదా కార్పొరేట్ కార్యాలయం: ఐఐఎఫ్ఎల్ టవర్,** ప్లాట్ నెం.98, ఉద్యోగ్ విహార్, ఫేజ్-IV, గుర్గాం, హర్యానా వద్ద దయచేసి సంప్రదించవచ్చును.

ప్రదేశం: నిజామాబాద్, తేది: 14-09-2024 సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8 - (1)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద **ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకు ముందు ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుమార్చబడింది) (ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుకొని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలకు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తి యొక్క **స్వాధీనతను దిగువ సంతకందారు చేపట్టినారు.** ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎవరూ ఎటువంటిగానూ వ్యవహరించరాదు మరియు ఆస్తితో ఒకవేళ వ్యవహరిస్తే ఆస్తి పరిధితో దిగువ పేర్కొనిన మొత్తానికి **ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్** యొక్క ఛార్జికి లోబడి ఉండగలదు. చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిర్బంధిత రుణగ్రహీతల దృష్టికి తీసుకురానున్నది ఏమనగా బాధ్యులు, ఛార్జీలు మరియు అయిన వ్యయాలన్నింటితో కలిపి **"ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్"** యొక్క బకాయిలను ఒకవేళ రుణగ్రహీత అమ్మకం లేదా బదలాయింపు కొరకు నిర్ణయించిన తేదీలోపు ఏ సమయానికైనా చెల్లించినట్లయితే హామీగల ఆస్తులు **"ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్"** వారిచే విక్రయించబడవు లేదా బదలాయించబడవు మరియు హామీగల ఆస్తుల యొక్క బదలాయింపు లేదా అమ్మకం కొరకు **"ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్"** వారిచే తదుపరి ఎటువంటి చర్య తీసుకోనబడదు.

రుణగ్రహీత(లు) / సహరుణ గ్రహీత(లు) పేరు	హామీ గల ఆస్తి యొక్క వివరము (స్థిరాస్తి)	మొత్తం చెల్లించవలసిన బకాయి (రూ.)	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
శ్రీ కేతావత్ గోపి, శ్రీ కేతావత్ ప్రకాష్, శ్రీమతి కేతావత్ సోనిబాయి, ప్రకాష్ డ్రైర్ (ప్రాస్పెక్ట్ నెం.ఐఎల్ 10459480)	దిగువ ఆస్తి యావత్తూ : నెం.5-45/1 కలిగిన ఇల్లు, అసెస్‌మెంట్ నెం.52, లింగంపల్లి తండా గ్రామం (పాత జి.పి మైలారం) సర్పరాజ్‌పల్లి మండలం, కామారెడ్డి జిల్లా, తెలంగాణ -503301. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం: భూమి.ఏరియా, నిర్మిత.ఏరియా, కార్పెట్.ఏరియా, ఆస్తి ఏరియా : 1344.00, 572.40, 457.90, సరిహద్దులు: ఉత్తరం : కేతావత్ వాసురాం యొక్క ఖాళీ స్థలం, దక్షిణం : కేతావత్ వసంతరావు యొక్క ఖాళీ స్థలం, తూర్పు: కేతావత్ శంకర్ యొక్క ఇల్లు, మరియు 9 అడుగుల స్వంతదారి, ఆ తరువాత గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు	రూ.9,01,770/- (తొమ్మిది లక్షల ఒక వెయ్యి ఏడు వందల డెబ్బై రూపాయలు మాత్రమే)	07-06-2024	11-09-2024

తదుపరి వివరాల కొరకు **శాఖ కార్యాలయం: ఇం.నెం.5-9-22/ఎ/501, 5వ అంతస్తు, పై హోం సరోవర్ ప్లాజా, సెక్రటేరియట్ రోడ్డు, హైదరాబాద్- 500004** వద్ద అధీకృత అధికారిని / **లేదా కార్పొరేట్ కార్యాలయం:** ప్లాట్ నెం.98, ఫేజ్-IV, ఉద్యోగ్ విహార్, గుర్గాం, హర్యానా వారిని దయచేసి సంప్రదించవచ్చును.

ప్రదేశం: నిజామాబాద్, తేది: 14-09-2024 సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

అటవీ భూమిని చదును చేస్తూన్న మూడు ట్రాక్టర్లు సీజ్..

ఇందల్ వాయి సెప్టెంబర్ 13 ప్రభ న్యూస్

ఇందల్ వాయి అటవీ రేంజి పరిధిలోని దార్పల్లి మండలంలోని చల్లగరిగే గ్రామంలో అటవీ శాఖ భూమిని అక్రమంగా చదను చేస్తున్నారన్న పక్క సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు దాడులు చేయగా రెండు ట్రాక్టర్లు ను పట్టుకొని ఇందల్ వాయి అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు.రేంజి అధికారి రవి మోహన్ బట్ ఆద్వర్యంలో ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.అలాగే చంద్రన్ పల్లి ప్రాంతం లో కూడా అటవీ శాఖ పరిధిలో ఉన్న భూమిని అక్రమంగా చదును చేస్తూన్న రని పక్క సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడికి వెళ్ళగా అక్రమంగా అటవీ భూమిని చదును చేస్తూన్న ట్రాక్టర్లు లభ్యం అయ్యిందన్నారు. ఈ మేరకు ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు అటవీ శాఖ రేంజి అధికారి రవి మోహన్ బట్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

ట్రాక్టర్లను సీజ్ చేసిన అటవీ శాఖ అధికారులు దృశ్యం

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు హిరిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **25.09.2024**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510197	దండు ఎ రెడ్డి	తండ్రి దండు వెంకటరెడ్డి	2 20 1 మద్దలచెరు, మద్దలచెరు, మద్దలచెరు ఐఎన్‌డి, నిజామాబాద్, తెలంగాణ 503187	13/01/2024	167883.00
జూబ్లీహిల్స్	103942510198	నారాడి ఎన్.రెడ్డి	తండ్రి నారాడి చిన్న భూమారెడ్డి	ఇంటి నెం.2 1 బోధన్ మండలం, రాంపూర్, ఐఎన్‌డి, నిజామాబాద్, తెలంగాణ 503185	13/01/2024	79180.00

వేలం తేది : 25.09.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్